RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 481 | 30 సెప్టెంబర్ బుధవారం 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--







## దేవుడి పేరుతో రాజకీయాలు వద్దు

**: మంత్రి పొన్నం ప్రభాకర్**



రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడి పేరును వాడుకోవడం సరికాదని, అది ఎవరికీ మేలు చేయదని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రతి వ్యక్తికి తమ తమ దేవతలపై విశ్వాసం ఉంటుందని, ఇతరుల నమ్మకాలను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమని ఆయన పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. వేములవాడ రాజన్న, భద్రాద్రి రాముడు, కొండగట్టు ఆంజనేయ స్వామి సహా అన్ని ఆలయాల పట్ల తనకు గౌరవం, విశ్వాసం ఉన్నాయని చెప్పారు. వ్యక్తిగతంగా తనకు శివుడు ఆరాధ్య దైవమని ఆయన పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాలను ప్రభుత్వం గౌరవిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు.

## అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో కొట్టిస్తా

**: కొండా సురేఖ**



మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ తనదైన శైలిలో రాజకీయ ప్రత్యర్థులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం వరంగల్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, నోరు అదుపులో పెట్టుకోకపోతే మహిళలతో దేహశుద్ధి చేయిస్తానని ఘాటుగా హెచ్చరించారు.
కొంతమంది నేతల తీరుపై కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఇష్టానుసారం మాట్లాడితే మహిళలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తాం. ఒక్కో మహిళ నలుగురిని కొడుతుంది, జాగ్రత్త. ప్రతిపక్ష నేతలు గాలిలో కత్తులు తిప్పుతున్నారు“ అంటూ ఆమె ధ్వజమెత్తారు. కొందరు నేతలు తమ హద్దులు మీరుతున్నారని, అలాంటి వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో పార్టీ అంతర్గత పరిణామాలపైనా ఆమె స్పందించారు. కాంగ్రెస్ నేతలంతా విభేదాలను పక్కన పెట్టి, పార్టీ బలోపేతం కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా ఐక్యంగా ఉంటేనే పార్టీ ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని ఆమె సూచించారు.

## బుల్లెట్ ట్రైన్ పేరుతో రియల్ ఎస్టేట్

# దందా

**: కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్**



బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ కుంభకోణానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమ పార్టీ అభివృద్ధికి గానీ, బుల్లెట్ ట్రైన్‌కు గానీ వ్యతిరేకం కాదని, కానీ దాని ముసుగులో రైతుల భూములను లాక్కోవాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. శంషాబాద్ విమానాశ్రయం వద్ద వేల ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండగా, తరతరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న బహదూర్‌పల్లి వ్యవసాయ భూములను ఎందుకు సేకరిస్తున్నారని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక రైల్వే స్టేషన్ కోసం వెయ్యి ఎకరాలు అవసరమా? అని నిలదీశారు. రైతుల భూములపై సుమారు 4,000 మంది పోలీసులను మోహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. “ప్రభుత్వం వద్ద సరైన పత్రాలు ఉంటే వాటిని రైతులకు చూపించాలి, అంతేకానీ పోలీసులను పెట్టి భయపెట్టడం ఎందుకు?“ అని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. “ఏడాదిన్నరలో మీ ఆశీస్సులతో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారు. మీ పట్టాలు మీకే ఇప్పిస్తాం. మీకోసం హైకోర్టుకు వెళ్లిన కార్తీక్ రెడ్డి ద్వారానే మీకు పట్టాలు అందేలా చూస్తాం,“ అని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులు అధైర్యపడొద్దని, ఐక్యంగా ఉండాలని సూచించారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా, న్యాయపరంగా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## రాముడు-శివుడిపై సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ ..

# జాతీయ రాజకీయాల్లో దుమారం

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఉత్తర, దక్షిణ భారతదేశ ప్రజల మధ్య మత, రాజకీయ పరమైన గుర్తింపులపై ఆయన చేసిన విశ్లేషణ పెద్ద వివాదానికి దారితీసింది. రాజకీయ లబ్ధి కోసం రేవంత్ రెడ్డి సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ తీవ్రంగా విమర్శించింది.

ఏం జరిగిందంటే..!

జాతీయ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక మీడియా కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి, బీజేపీ నినాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నేతలు పదే పదే ‘జై శ్రీరామ్‘ అని ఎందుకు అంటారని, అదే తరహాలో ‘హర హర మహాదేవ్‘ అని ఎందుకు నినదించరని ఆయన ప్రశ్నించారు.“మేం ద్రావిడులం. ఇక్కడి (ఉత్తర భారతదేశం) ప్రజలు ఆర్యులు. మేం శివ భక్తులం, ఇక్కడి ప్రజలు శ్రీరాముడి భక్తులు. బీజేపీ రాముడిని దొంగిలించింది. అది ఒక భావోద్వేగం. మోదీ గారు ‘హర హర మహాదేవ్‘ అని ఎందుకు అనరు? బీజేపీ నేతలు వేదికపై ఆ నినాదం చేయడం మీరు ఎప్పుడైనా చూశారా? వాళ్లు కేవలం ‘జై శ్రీరామ్‘ అంటారు. మేం ‘హర హర మహాదేవ్‘ అంటే వారికి నచ్చదు“ అని రేవంత్ రెడ్డి అన్నారు.
శివుడిని ‘పేదల దేవుడు‘ అని, రాముడిని ‘ధనవంతుల దేవుడు‘ అని అభివర్ణించిన ఆయన, ఇద్దరు దేవుళ్లను ప్రజలు ఆరాధిస్తారని కూడా స్పష్టం చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంస్కృతులు, సామాజిక గుర్తింపుల మధ్య విస్తృతమైన తేడాలు ఉన్నాయనే వాదనకు బలం చేకూర్చే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తీవ్రంగా స్పందించిన బీజేపీ

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ మాట్లాడుతూ.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే హిందువులను విభజించేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.“రాహుల్ గాంధీ సూచనల మేరకు, హిందువులను విభజించడానికి కొత్త మార్గం కనుగొనే ప్రయత్నంలో భాగంగానే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు“ అని ప్రదీప్ భండారీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీని ‘ఆధునిక ముస్లిం లీగ్ కాంగ్రెస్‘ అని అభివర్ణించిన ఆయన, రాముడు, శివుడి అనుచరుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు ఫలించవని హెచ్చరించారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అనేక మతపరమైన, ఆలయ సంబంధిత కార్యక్రమాలను వ్యతిరేకించిందని ఆయన గుర్తుచేశారు. “సోమనాథ్ ఆలయ నిర్మాణాన్ని, కాశీ విశ్వనాథ్ ధామ్ కారిడార్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించిన విషయం దేశం మరిచిపోలేదు. 2018లో ‘హర హర మహాదేవ్‘ అని నినదించినందుకు ముగ్గురు పార్టీ కార్యకర్తలను సస్పెండ్ చేసింది“ అని భండారీ ఆరోపించారు.బీజేపీ నేతలు ‘హర హర మహాదేవ్‘ అని నినదించరన్న రేవంత్ వాదనను ఆయన తోసిపుచ్చారు. “ప్రధాని మోదీ ‘జై శ్రీరామ్‘తో పాటు ‘హర హర మహాదేవ్‘ అని కూడా నినదించే ఏకైక ప్రధానమంత్రి. లంకకు వెళ్లే ముందు శ్రీరాముడు స్వయంగా మహాదేవుడికి పూజలు చేశాడని రామాయణంలోని లంకాకాండలో ఉంది. ఓటు బ్యాంకు రాజకీయాలు చేసేవారికి ఈ విషయం కూడా తెలియదు“ అని ఆయన ఎద్దేవా చేశారు. మొత్తంగా రేవంత్ వ్యాఖ్యలు బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధానికి దారితీశాయి.





న్యాయస్థానాలు ఎప్పుడూ కూడా

## లేఖలు రాయవు

**: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

కొన్ని సోషల్ మీడియా ఛానల్స్, డిజిటల్ మీడియా ఛానల్స్‌లో కేటీఆర్‌తో సహా నలుగురి పాస్‌పోర్టుల తాత్కాలిక జప్తునకు ఆదేశమని ఈనాడు హైదరాబాద్ డేట్‌లైన్‌తో ఒక న్యూస్ వచ్చిందని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ విషయమై ఆయన మాట్లాడుతూ.. ఈనాడు పత్రికా మిత్రులందరికీ నా విన్నపం ఏంటంటే.. మీకేదైనా న్యూస్ వస్తే దయచేసి వెరిఫై చేసుకోవాలని కోరుతున్నా. ఎప్పుడూ ఊహాజనితమైన వార్తల మీద, పుకార్ల మీద వార్తలు రాస్తే క్రెడిబిలిటీ దెబ్బతింటది.. ఎందుకంటే ఈ పాస్‌పోర్ట్ జప్తు చేయాలని అవినీతి నిరోధక శాఖ న్యాయస్థానం హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి లేఖ రాసిందని గౌరవ జర్నలిస్ట్ ఈనాడు దినపత్రికలో రాశారు. నా రిక్వెస్ట్ ఏందంటే న్యాయస్థానాలు ఎప్పుడూ కూడా లేఖలు రాయవు. కేవలం ఆర్డర్లు ఇస్తయని స్పష్టం చేశారు.అదే విధంగా ఫార్ములా ఈ అక్రమ కేసు ఏదైతే ఉందో.. ఈ కేసు మొత్తాన్ని మా బీఆర్ఎస్ సీనియర్ న్యాయవాది జక్కుల లక్ష్మణ్ మానిటర్ చేస్తున్నారు. నేను వారితో కూడా మాట్లాడాను. ఆయన క్లియర్‌గా చెప్పారు. దీనికి సంబంధించి ఏసీబీ వాళ్లు ఒక మెమో ఫైల్ చేసినట్టుగా వాళ్లు చెప్తున్నరు. ఇంతవరకు జక్కుల లక్ష్మణ్‌కు కానీ, ఏ 1 అని పేర్కొంటున్న కేటీఆర్‌కు ఎలాంటి నోటీసు రాలేదు. ఈ నోటీసు రాకుండానే ఏసీబీ న్యాయస్థానం హైదరాబాద్ పాస్‌పోర్ట్ ప్రాంతీయ కార్యాలయ అధికారికి లేఖ రాసినట్టుగా రాస్తున్నారు.. ఎప్పుడూ కూడా న్యాయస్థానాలు లేఖ రాయవు.. న్యాయస్థానాలు కేవలం ఆర్డర్లు మాత్రమే ఇస్తాయన్నారు.

## కేటీఆర్‌కు సిరిసిల్లలో రేపు సినిమా చూపిస్తాం : చామల కిరణ్ కుమార్ రెడ్డి



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేపు సిరిసిల్లలో కేటీఆర్‌కు అసలైన సినిమా చూపిస్తామని, ఆ రోజును ఆయన జీవితంలో మర్చిపోలేరని హెచ్చరించారు. గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనకు రాకముందే తనపై ఉన్న ఆరోపణలను బయటపెట్టాలని కేటీఆర్ సవాల్ చేయడంపై చామల తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రిని సవాల్ చేసే స్థాయి కేటీఆర్‌కు లేదని, ఆయన కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమేనని అన్నారు. సిరిసిల్ల ప్రజల ముందే కేటీఆర్ భూ బాగోతాలను రేవంత్ బయటపెడతారని, ఆయన అసలు స్వరూపం దేశమంతటికీ తెలుస్తుందని అన్నారు.గత తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్లలో నిజమైన అభివృద్ధి జరగలేదని, కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యారని ఆరోపించారు. చిన్న వర్షానికే కలెక్టరేట్ భవనంలోకి వెళ్లలేని పరిస్థితి ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్లలో రూ.175 కోట్ల రైతు రుణమాఫీ అమలు చేసిందని, సీఎం పర్యటనలో రూ.345.75 కోట్ల పనులకు శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, నేతన్నల కోసం ప్రత్యేక బజార్ వంటి పనులను వివరించారు. మెట్రో, మూసీ ప్రక్షాళన, రీజనల్ రింగ్ రోడ్ వంటి కీలక ప్రాజెక్టులను బీఆర్ఎస్ అడ్డుకోవాలని చూస్తోందని ఆరోపించారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# ఛాలెంజ్ పూర్తి.. మెడల్స్‌తో గుర్తింపు

## - హృదయ ఆరోగ్యంపై అవగాహనకు ఏజే పెడల్స్ ఏడు రోజుల కార్యక్రమం

**వరంగల్, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏజే పెడల్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 నుంచి 21 వరకు నిర్వహించిన ఏడు రోజుల సైక్లింగ్, వాకింగ్ ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన వారికి మెడల్స్ అందజేసి అభినందించారు. సైక్లింగ్, వాకింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న సభ్యులు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడంతో, వారి కృషికి గుర్తింపుగా ఈ మెడల్స్ అందించారు. నిత్య జీవితంలో శారీరక వ్యాయామాన్ని భాగం చేసుకోవడం, గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సైక్లింగ్, వాకింగ్ వంటి వ్యాయామాలను అలవాటుగా మార్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఏజే పెడల్స్ ఈవెంట్ ఆర్గనైజర్లు నిఖిల్, జయంత్



నిర్వహించారు. జయరాజు, సంపత్, రమేష్, భారతి డిగ్రీ కళాశాల ఫ్యాకల్టీ సభ్యులు, కృష్ణ, నాగరాజు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడాలి

## - భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత చైతన్యం కావాలి : ఎస్ఎఫ్ఐ

**పరకాల, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**

భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ పరకాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 'ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న సవాళ్లు' అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థల స్వయంప్రతిపత్తి, విశ్వసనీయత దెబ్బతినడం ఆందోళనకరమని అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారంటూ విమర్శించిన ఆయన, ఆయన తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు విద్యార్థులు, యువత చైతన్యవంతమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చు కళ్యాణ్, బొచ్చు ఈశ్వర్, సాయి తేజ,




బొజ్జ హేమంత్, అఫ్రోజ్, శ్రీ వర్ష, ఇస్మాయిల్, రాహుల్, వినీత్, సన్నీతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్టుకు ఐలమ్మ పేరు

## - వీరనారి పోరాట స్ఫూర్తికి గుర్తింపునివ్వాలి : కొరపల్లి రాజేష్

**వరంగల్, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**

వరంగల్ (మామునూరు)లో నిర్మించనున్న నూతన విమానాశ్రయానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం తరపున కొరపల్లి రాజేష్ ప్రభుత్వాన్ని కోరారు. విమానాశ్రయానికి ఐలమ్మ పేరు ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తెలంగాణ సామాజిక చరిత్రలో చాకలి ఐలమ్మ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందని, ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తికి గుర్తింపుగా వరంగల్ విమానాశ్రయానికి ఆమె పేరు పెట్టడం సముచితమని రాజేష్ పేర్కొన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతికి ప్రతిబింబించేలా వరంగల్ విమానాశ్రయ నిర్మాణాలు ఉండాలని ప్రభుత్వం ఇప్పటికే సూచించిన నేపథ్యంలో ఐలమ్మ పేరును పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో కత్తెరపల్లి దామోదర్,



పోచంపల్లి రఘుపతి, కమలాకర్, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీలో సమస్యల సుడిగుండం

## - తరగతి గదులు.. తాగునీరు.. మరుగుదొడ్ల సమస్యలు
## - రెగ్యులర్ ప్రిన్సిపాల్ కోసం స్వేరో యూనియన్ నిరసన

**హనుమకొండ, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**

కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కళాశాల ఎదుట నిరసన చేపట్టి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కళాశాలలో సరిపడా తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తరగతి గదులను సెమినార్ హాల్‌గా మార్చడంతో సుమారు 500 మంది విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని సాయికుమార్ ఆరోపించారు. బాలికల మరుగుదొడ్లలో నీటి సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కళాశాలలో మంచినీటి సమస్య కూడా ఉందన్నారు. ఈ సమస్యలను పలుమార్లు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. గత రెండేళ్లుగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వ్యవస్థ కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి




రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని సాయికుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు చెట్టుపల్లి శివకుమార్, రాజ్‌కుమార్, వంశీ, కార్తీక్, నాగరాజు, బంటి, శ్రీనాథ్, సిద్ధూ, శ్రావణ్, గణేష్, ముకేష్, విగ్నేష్, అభి, పవన్‌కుమార్, బన్నీ, వినయ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## నానో ఎరువుల వినియోగం పై శిక్షణ

**హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)**

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్ట్ నివేదిత కేవీక్ గడ్డిపల్లి శాస్త్రావేత నరేష్ ఆధ్వర్యంలో రైతులకు నానో ఎరువులపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించడం జరిగినది అనంతర వారు మాట్లాడుతూ నానో ఎరువుల వాడకం పై పంట దిగుమతి ఎక్కువ వస్తుందని ప్రతి ఒక్క రైతు నానో ఎరువులను వాడి అధిక దిగుబడి పొందాలని వారు రైతులకు సూచించడం జరిగినది ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎ డి ఎ రమేష్ బాబు, మండల




వ్యవసాయ అధికారి ఆనుష రుహి, ఏ ఈ ఓ లు మనోహర్ ఆయేషా మరియు రైతులు పాల్గొన్నారు

# రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్‌గా రాజుకుమార్

## - బీఆర్ఎస్‌వీ నాయకుల శుభాకాంక్షలు

**దుగ్గొండి, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**



దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన శానబోయిన రాజుకుమార్ వరంగల్ జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొరపెల్లి రాజేష్, కందికొండ తిరుపతి, ఐలోని అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించిన జిల్లా జడ్జి

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన నిర్మల గీతాంబ..
### - వేద పండితుల ఆశీర్వచనం



**గీసుకొండ, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**



గీసుకొండ మండలం ఊకల్ హవేలిలోని ప్రసిద్ధ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని వరంగల్ జిల్లా సెషన్స్ జడ్జి నిర్మల గీతాంబ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు అర్చకులు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జడ్జి నిర్మల గీతాంబ స్వామివారిని దర్శించుకోగా, వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ సుభాష్ గౌడ్, ఆలయ చైర్మన్ రాజేశ్వర్‌రావు, కోశాధికారి కొత్తగట్టు రాజేందర్, గీసుకొండ సీఐ విశ్వేశ్వర్, ఆలయ అర్చకులు, పోలీసు సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు ప్రభుత్వ పథకం అండ

## - లబ్ధిదారుల ఇళ్లకే వెళ్లి పాడి గేదెల పరిశీలన..
## - ఆదాయ వనరుగా మలుచుకోవాలని ఎమ్మెల్యే రేవూరి సూచన

**ఆత్మకూరు, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**



పాడి రైతుల కుటుంబాలకు స్థిరమైన ఆదాయం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన పాడి గేదెలు లబ్ధిదారులకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో తెలుసుకునేందుకు ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆత్మకూరు మండలం అక్కంపేట, కామారం, పెంచికలపేట, నీరుకుళ్ల గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పాడి గేదెలను పరిశీలించి, వాటి సంరక్షణపై వారితో మాట్లాడారు. ప్రభుత్వం అందించిన పాడి గేదెలను సక్రమంగా సంరక్షిస్తూ పాడి ఉత్పత్తిని పెంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పశువులకు అవసరమైన పోషణ, ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహిస్తే పాడి ద్వారా కుటుంబానికి క్రమమైన ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ప్రభుత్వ సహాయంతో లభించిన పాడి గేదెలను కేవలం ఆస్తిగా కాకుండా కుటుంబ ఆదాయాన్ని పెంచే ఉపాధి వనరుగా అభివృద్ధి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గ్రామీణ కుటుంబాల ఆర్థిక బలోపేతం కోసం పాడి పరిశ్రమను మరింత ప్రోత్సహిస్తున్నామని రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. శ్వేత విప్లవంలో భాగంగా దామెరలో మహిళల భాగస్వామ్యంతో పరకాల ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాబోయే రెండేళ్లలో 40 వేల కుటుంబాలను డెయిరీ పరిధిలోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పాడి రైతులకు ఉత్పత్తికి తగిన మార్కెట్ అవకాశాలు కల్పించడంతో పాటు కుటుంబ ఆదాయం పెరిగేలా డెయిరీ కార్యకలాపాలను విస్తరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# చేయూత పింఛన్ దారుల ఇంటి వద్దకు వచ్చి వెరిఫికేషన్ చేసిన ఎంపీడీవో శారద గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 29**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామానికి ఎండిఓ శారద మేడం గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ గారితో కలిసి చేయూత పింఛన్, దారుల ఇంటి వద్దకు వచ్చి అరత గలవారికి వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. విలేజ్ సెక్రటరీ వేణు, ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్,. గ్రామ పెద్దలు బక్కని రవి మాదిగ,కొండని శేఖర్, బొజ్జం శ్రీనివాస్, గుర్రంపల్లి మహేందర్, అనిల్, కృష్ణ, వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
30 సెప్టెంబర్ బుధవారం 2026

## మానేరు వాగును పరిశీలించిన చిట్యాల ఎస్సై

## పోచంపల్లి సతీష్: ఇసుక ట్రాక్టర్ల నిబంధనలపై ఆదేశాలు



హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్

చిట్యాల:
చిట్యాల మండల పరిధిలోని మానేరు వాగు ప్రాంతాన్ని చిట్యాల సబ్–ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) పోచంపల్లి సతీష్ పరిశీలించారు. అనంతరం అక్కడ ఇసుక లోడింగ్ చేసే కూలీలు, ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ, ఇసుక తరలింపు మరియు ట్రాక్టర్ల నిర్వహణలో కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు.
ముఖ్య ఆదేశాలు మరియు సూచనలు:
లేబర్ ఛార్జీలు: ఇసుక లోడింగ్ చేసే లేబర్‌కు ప్రతి ట్రాక్టర్‌కు నిర్ణీత రుసుముగా రూ. 800 మాత్రమే చెల్లించాలని/తీసుకోవాలని తెలిపారు.
RTA నెంబర్ ప్లేట్లు: ఇసుక తరలించే అన్ని ట్రాక్టర్లకు తప్పనిసరిగా రవాణా శాఖ (=ూ) ఆమోదించిన నెంబర్ ప్లేట్లు మాత్రమే ఉండాలి.లైసెన్స్, ఇన్సూరెన్స్: ట్రాక్టర్ నడిపే డ్రైవర్ల వద్ద తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, అలాగే ట్రాక్టర్‌కు సంబంధించిన చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ పత్రాలు ఉండాలి.గ్రీన్ మ్యాట్ తప్పనిసరి: ఇసుక రవాణా సమయంలో రోడ్డుపై ఇసుక పడకుండా, వెనుక వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ప్రతి ట్రాక్టర్‌పై కచ్చితంగా గ్రీన్ మ్యాట్ (పచ్చ పరదా) కప్పాలి.ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## 108, 102 అంబులెన్స్‌ల ఆకస్మిక తనిఖీ

### అత్యవసర సేవల్లో వేగం, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి: అధికారులు

హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్



భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రజలకు అందుతున్న 108, 102 అంబులెన్స్ సేవలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ శివకుమార్, జిల్లా మేనేజర్ రాజు, స్పెషల్ ఆడిటర్ కిషోర్ అంబులెన్స్‌లను పరిశీలించారు. మందులు, వైద్య పరికరాలు, అత్యవసర సామగ్రి అందుబాటులో ఉన్నాయా లేదా తనిఖీ చేశారు.అత్యవసర పరిస్థితుల్లో 108కు కాల్ వచ్చిన వెంటనే స్పందించి 30 సెకండ్లలోపు అంబులెన్స్‌ను ప్రారంభించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోల్డెన్ అవర్‌లో రోగులకు అందించే ప్రాథమిక వైద్యం కీలకమని, రోగులతో మర్యాదగా వ్యవహరిస్తూ నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు.అలాగే 102 సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తూ అవసరమైన మందులు, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు 108, 102 అత్యవసర సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులు పేర్కొన్నారు. తనిఖీలో 108, 102 సిబ్బంది పాల్గొన్నారు.

## గుండె సంబంధిత వ్యాధులపై కార్మికులకు అవగాహన





**హైదరాబాద్ ఎస్టేట్ 29 సెప్టెంబర్**
ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి కార్మికులకు గుండె ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా పరిధిలోని సిహెచ్‌పి (కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్) లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ మధు కుమార్ పాల్గొని కార్మికులకు గుండెపోటు, గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధు కుమార్ మాట్లాడుతూ గుండెపోటు రావడానికి ప్రధాన కారణాలు, గుండెపోటు వచ్చే అవకాశాలను పెంచే ప్రమాద కారకాలు, ముందస్తుగా కనిపించే లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా ధూమపానం, మద్యపానం, అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక శరీర బరువు, శారీరక వ్యాయామం లేకపోవడం, మానసిక ఒత్తిడి వంటి అంశాలు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. ఛాతీలో నొప్పి లేదా బిగుతుగా అనిపించడం, నొప్పి చేతులు, భుజాలు, మెడ లేదా దవడ వైపు వ్యాపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అధిక చెమటలు, వికారం, అకస్మాత్తుగా బలహీనంగా అనిపించడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు ఆలస్యం చేయకుండా వైద్య సహాయం పొందాలని కార్మికులకు సూచించారు. అలాగే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవడం, రక్తపోటుమధుమేహంకొలెస్ట్రాల్‌ను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవడం, ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని డాక్టర్ మధు కుమార్ సూచించారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌పి మేనేజర్, సింగరేణి కార్మికులు, వివిధ యూనియన్ నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సిద్ధం.. సేవలు ఎక్కడ?

### - జిల్లా కార్యాలయాలు వరంగల్‌లోనే ప్రారంభించాలి..
### - ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రదీప్‌రావు

**వరంగల్, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**





జిల్లా కేంద్రం వరంగల్‌లో నూతన కలెక్టరేట్ భవనం నిర్మాణం పూర్తయినా జిల్లా కార్యాలయాలు అందుబాటులోకి రాకపోవడంపై బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ పనుల కోసం ప్రజలు హనుమకొండకు వెళ్లాల్సిన పరిస్థితిని మార్చి, నూతన కలెక్టరేట్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు క్యాంపు కార్యాలయం నుంచి నూతన కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద బూడిద గుమ్మడికాయలు కొట్టి నిరసన తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన భవనాన్ని వినియోగంలోకి తీసుకురావడంలో జాప్యం ఎందుకని ప్రదీప్‌రావు ప్రశ్నించారు. వరంగల్ తూర్పు ప్రజల సమస్యలపై శ్రద్ధ చూపకుండా కుటుంబంలో ఎవరు ఎమ్మెల్సీ, ఎవరు ఎమ్మెల్యే కావాలనే పదవుల రాజకీయాలపై దృష్టి పెట్టడం సరికాదని స్థానిక ఎమ్మెల్యేపై విమర్శలు చేశారు. నెలలో కనీసం 20 రోజులైనా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అందుబాటులోకి రాకపోతే రాబోయే రోజుల్లో క్యాంపు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. నూతన కలెక్టరేట్ వద్ద కాకతీయుల చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచే 'కాకతీయ కీర్తి తోరణం' ఏర్పాటు చేయకపోవడంపైనా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. పరిపాలనా సౌకర్యాలతో పాటు వరంగల్ చారిత్రక గుర్తింపును ప్రతిబింబించే అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్, జలగం రంజిత్, సీనియర్ నాయకులు కుసుమ సతీష్, వంగాల సమ్మిరెడ్డి, రత్నం సతీష్‌షా, సముద్రాల పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మల్లాడి తిరుపతిరెడ్డి, బాకం హరిశంకర్, గోకుల రాణా ప్రతాప్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జ్ఞానేశ్‌కుమార్‌నే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?

### - కేంద్రంలో కీలక బాధ్యతల నుంచి సీఈసీ వరకు ప్రస్థానాన్ని చూడాలి..
### - బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కనుకుంట్ల రంజిత్‌కుమార్

**వరంగల్, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**



ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కనుకుంట్ల రంజిత్‌కుమార్ స్పందించారు. ప్రస్తుత రాజకీయ ఆరోపణలకే పరిమితం కాకుండా, ఆయన సుదీర్ఘ పరిపాలనా ప్రస్థానాన్ని కూడా ప్రజలు పరిశీలించాలని కోరారు. జ్ఞానేశ్‌కుమార్ 2025 ఫిబ్రవరి 19న దేశ 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వంలో పలు కీలక బాధ్యతలు నిర్వహించారని, జమ్మూకశ్మీర్ వ్యవహారాల విభాగంలో సంయుక్త కార్యదర్శిగా, కేంద్ర హోంశాఖలో అదనపు కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యకు సంబంధించిన పరిపాలనా వ్యవహారాలు, ట్రిపుల్ తలాక్ చట్ట ప్రక్రియ వంటి కీలక సందర్భాల్లో ప్రభుత్వ యంత్రాంగంలో ఆయన బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు. సీఈసీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాల సవరణ, ప్రత్యేక సమగ్ర సవరణ వంటి అంశాలపై ఆయనపై రాజకీయ విమర్శలు వచ్చాయని రంజిత్‌కుమార్ అన్నారు. ముఖ్యంగా ఓటర్ల జాబితాల అంశం దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసిందన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై భిన్నాభిప్రాయాలు ఉండొచ్చని, అయితే వ్యక్తిగత విమర్శల కంటే నిర్ణయాల వెనుక ఉన్న కారణాలు, ఆధారాలపై చర్చ జరగాలని రంజిత్‌కుమార్ పేర్కొన్నారు. జ్ఞానేశ్‌కుమార్‌నే లక్ష్యంగా చేసుకోవడానికి కారణాలేమిటన్నది కూడా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

# 375 పనులకు గ్రామసభ ఆమోదం

### - విజిపీపీపై సర్పంచులు, సిబ్బందికి శిక్షణ.. - జూన్ 2027 వరకు కార్యాచరణ ప్రణాళిక

**గీసుకొండ, ఒవజూ29 హైదరాబాద్ ఎస్టేట్:**



గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు గీసుకొండ మండలంలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక (విజిపీపీ)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లకు విజిపీపీ రూపకల్పనపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో శేషాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో వీబీ–గ్రామ్జీ పథకంలో అనుమతించిన 375 రకాల పనులపై వివరించారు.
గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్య క్రమంలో పనులను ఎంపిక చేయడం, గ్రామ వనరుల మ్యాప్ రూపొందించడం, నాలుగు కేటగిరీల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించడం, వాటిని విజిపీపీలో చేర్చే విధానాన్ని వివరించారు.
అక్టోబర్ 2న నిర్వహించే గ్రామసభల్లో విజిపీపీని ఆమోదించి, జూన్ 2027 వరకు చేపట్టాల్సిన పనులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులు సూచించారు. అనంతరం పనుల అంచనాలు సిద్ధం చేసి అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపాలని, మంజూరు అనంతరం పనులు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో చంద్రకాంత్, ఈసీ శ్రీలత, వ్యవసాయశాఖ అధికారి, వీబీ–గ్రామ్జీ కార్యాలయ సిబ్బంది, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొన్నారు.

## తన పేరుతో అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్న చైర్మన్ సుదర్శన్ రెడ్డి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 29:-**

**రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం.**




ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాలను లక్ష్యంగా చేసుకుని మట్టి తరలిస్తున్నారన్న ఆరోపణలపై మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి స్పందించారు. సీతారాంపేట పరిసరాల్లో అనుమతులు లేకుండా మట్టి తరలింపునకు సంబంధించి తన పేరు వినిపిస్తుండటంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.
తన పేరు లేదా పదవిని ఆసరాగా చేసుకుని ఎవరైనా ప్రభుత్వ స్థలాల్లో మట్టి తవ్వకాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజలందరికీ చెందినవని, వాటికి నష్టం కలిగించే విధంగా వ్యవహరించే వారిపై సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ స్థలాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, తరలింపులు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. తన పేరును ఉపయోగించి ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించబోమని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
30 సెప్టెంబర్ బుధవారం 2026

# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం సహించేది లేదు

## అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలి: ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 29:-**






ఇబ్రహీంపట్నం: ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా పాలన అందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశమై అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు.విద్యుత్ సరఫరా విషయంలో వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మరమ్మతులు, నిర్వహణ పనులను ముందస్తు ప్రణాళికతో చేపట్టాలని, అవసరమైన సందర్భాల్లో మాత్రమే సరఫరాను నిలిపివేయాలని స్పష్టం చేశారు. నిర్వహణ కోసం వారానికి ఒక రోజు, రెండు గంటలకు పరిమితం చేయాలని సూచించారు. అనవసరంగా సరఫరా నిలిపివేస్తే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజలకు వైద్య సదుపాయాలపై అవగాహన కల్పించాలని పంచాయతీ ప్రతినిధులు, కార్యదర్శులకు సూచించారు. ఇబ్రహీంపట్నంలో ప్రభుత్వ ఆస్పత్రిని మెరుగైన సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు క్రియాశీలకంగా వ్యవహరించాలని, వివిధ శాఖల కార్యక్రమాలను పరిశీలించి సమస్యలపై నివేదికలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. అక్రమ మట్టి తరలింపు, అనధికార వసూళ్లు, ఇతర నిబంధనల ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి, మండల గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు యాచారంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి పర్యటన

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 29:-**



యాచారం: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బుధవారం యాచారం మండలంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు, యాచారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న మండల స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొననున్నారు. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, సంబంధిత నాయకులు సమీక్షా సమావేశానికి హాజరై ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని రాచర్ల వెంకటేశ్వర్లు కోరారు.

# విద్యా ప్రమాణాల పెంపుపై అదనపు కలెక్టర్ కిరణ్మయి దృష్టి

## పాఠశాలల పర్యవేక్షణపై అదనపు కలెక్టర్ సమీక్ష

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 29:-**



రంగారెడ్డి జిల్లా: జిల్లాలో పాఠశాలల నిర్వహణ, ఉపాధ్యాయులువిద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అదనపు కలెక్టర్ కిరణ్మయి స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు పాఠశాలలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షలో డీఈవో వెంకటేశ్వర్లు, ఎంఈవోలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు, ఏపీఐటీ బృందాలు పాల్గొన్నారు. పాఠశాలల నిర్వహణ, హాజరు, విద్యార్థుల నమోదు, ఎఫ్‌ఎల్‌ఎన్, అభ్యసన ఫలితాలపై సమీక్షించారు. ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఎఫ్‌ఆర్‌ఎస్ ద్వారా హాజరు నమోదు చేయాలని, కారణం లేకుండా హాజరు నమోదు చేయని వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కిరణ్మయి ఆదేశించారు. యూడైస్, డ్రాప్‌బాక్స్‌లో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల వివరాలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, ఏపీఐటీ బృందాలు పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి ఉపాధ్యాయులకు అకడమిక్ మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన చేపట్టాలని ఆదేశించారు. రాబోయే పారఖ్ అసెస్‌మెంట్‌ను దృష్టిలో ఉంచుకుని 2, 5, 8 తరగతుల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎఫ్‌ఎల్‌ఎన్ ఫలితాలను విశ్లేషించి భాషా, గణిత సామర్థ్యాలను మెరుగుపరిచేలా బోధన సాగించాలని కిరణ్మయి ఆదేశించారు.

# పాపన్నపేటలో  చేనేత సహకార సంఘం ప్రథమ సర్వసభ్య సమావేశం

## : చైర్మన్ కొడపాక విట్టల్



**మెదక్,సెప్టెంబర్29(హైద్రాబాద్ ఎస్టేట్):** మండల కేంద్రమైన పాపన్నపేట చేనేత సహకార సంఘం ప్రథమ సర్వసభ్య సమావేశం సంఘం చైర్మన్ కొడపాక విట్టల్ అధ్యక్షతన మంగళవారం పాపన్నపేట చేనేత సహకార సంఘం భవనంలో నిర్వహించారు. సమావేశంలో కొత్తగా చేనేత సభ్యత్వాలు నమోదు చేయాలని, చేనేత వృత్తి వారికి గుర్తింపు కార్డులు, కొత్త సభ్యులకు చేనేత హస్త కళకు సంబంధించి తగిన వృత్తి శిక్షణ కేంద్రాలు కలించి శిక్షణ కల్పించాలన్నారు. 50సం.లు నిండిన చేనేత సభ్యుల వివరాలు సేకరించి అందరికీ చేనేత పింఛన్లను మంజూరు చేయాలని కోరారు. చేనేత సంఘం భవనం వర్షానికి పూర్తిగా పాడై పోయినందున మరమ్మతులు చేయించాలని పేర్కొన్నారు.చేనేత భవనంకు నీటి సమస్య ఉన్నందున ప్రాంగణంలో నూతన బోర్ వేయించాలని నీటి కొరత ను తీర్చాలని సంఘం సభ్యులు వెల్లడించారు. భవనం పాతభవనం వర్షానికి దెబ్బ తిన్నందున,భవనంను తొలగించి తిరిగి వాడుకలోకి తీసుకు రావాలన్నారు.చేనేత భవనంలో ప్రస్తుతం అద్దె కు కొనసాగుతున్న ఐజల్ వాటర్ ప్లాంట్ ను కిరాయి డబ్బులు,పోస్ట్ ఆఫీస్ అద్దె డబ్బులు,బట్టల దుకాణం అద్దె డబ్బులు చెల్లించటం లేదని సెప్టెంబర్ నెలాఖరు వరకు చెల్లించనిచొ ఖాళీ చేయించాలని డిమాండ్ చేసారు.చేనేత వృత్తిలో వెనకబడిన కుటుంబాల విద్యార్థిని,విద్యార్థులకు పై చదువులకు ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేయాలని కోరారు.చేనేత వృత్తిలో కొనసాగుతున్న పద్మశాలి కుటుంబంలో ఎవరైనా మరణించినచో వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.సమావేశం ప్రారంభంకు ముందు సంఘం డైరెక్టర్ లుగా పనిచేసి ఇటీవల మృతి చెందిన బీకొండ నారాయణ,బద్దాపురం రాములు,పద్మశాలి సంఘం కులసంఘం నాయకులు మరెల్లి రాములు కుటుంబాలకు సభ్యులు రెండు నిమిషాలు మైనం పాటించారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్ లు పల్లె సంగమేశ్వర,పల్లె లక్ష్మణ్,దాసరి యాదయ్య,అచుకట్ల గురునాధం,జూకంటి సంగయ్య,సభ్యులు కల్లేటి సంగమేశ్వర,వళ్ళందేశీ శ్రీనివాస్,బద్దపురం సంగమేశ్వర, పడిగే కిష్టయ్య,పోలశ్రీనివాస్, కొడపాక రాజేశ్వర్,పల్లె రామచందర్,వళ్ళం దేశీ బుచికుమార్,బీకొండ జోగయ్య,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ దారుల ఇంటి వద్దకు వచ్చి వెరిఫికేషన్ చేసిన ఎంపీడీవో శారద గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 29**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామానికి ఎండిఓ శారద మేడం గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ గారితో కలిసి చేయూత పింఛన్, దారుల ఇంటి వద్దకు వచ్చి అరత గలవారికి వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. విలేజ్ సెక్రటరీ వేణు, ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్,. గ్రామ పెద్దలు బక్కని రవి మాదిగ,కొండని శేఖర్, బొజ్జం శ్రీనివాస్, గుర్రంపల్లి మహేందర్, అనిల్, కృష్ణ, వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల( ప్రతినిధి )**



వ్యవసాయ పరిశోధన స్థానం (కంపాసాగర్) మరియు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (హుజూర్‌నగర్) శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మండలంలో పలు గ్రామాలలో నిర్వహించిన పంట పొలాల పరిశీలన వివరాలు మరియు రైతులకు అందించిన యాజమాన్య సూచనలు: మిరప పంట

నేల ద్వారా వచ్చే వ్యాధులు: సేంద్రియ ఎరువులలో ట్రైకోడెర్మా జీవ శిలీంధ్ర నాశినిని కలిపి నేలలో వేసుకోవాలి.

కాండం కుళ్లు వ్యాధి నివారణవ్యాధి సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి.వ్యాధి నివారణకు సిఫార్సు చేసిన శిలీంధ్ర నాశిని మందులను లీటరు నీటికి తగిన మోతాదులో కలిపి మొక్క మొదళ్లలో తడిచేలా పిచికారీ చేసుకోవాలి.పత్తి పంట

ఎరువులయాజమాన్యం: పూత దశలో డి.ఎ.పి మరియు ఇతర కాంప్లెక్స్ ఎరువులను అధిక మోతాదులో వాడకూడదు.

పండు తెగులుఆకులు పసుపు ఎరుపు రంగుకు మారడంసూక్ష్మపోషకాల లోపాన్ని నివారించే ఎరువులను నిపుణులు సూచించిన మోతాదులో నీటిలో కలిపి ఆకుల పైన పిచికారీ చేసుకోవాలి.

వరి పంటకలుపు నివారణ: కలుపు మొక్కలు లేత దశలో ఉన్నప్పుడే సరైన యాజమాన్య చర్యలు చేపట్టాలి.

సుడిదోమ ఉధృతి:

పంట ప్రారంభంలోనే పొలంలో క్రమం తప్పకుండా కాలి బాటలు (సార్లు) తీయాలి.

దోమ ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు సిఫార్సు చేసిన క్రిమిసంహారక మందులను మొక్క మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి.

ఆకు నల్లి నివారణ:

ఆకు నల్లి నివారణకు తగిన నల్లి నివారణ పురుగుమందులను లీటరు నీటికి తగిన మోతాదులో కలిపి ఆకుల అడుగుభాగం తడిచేలా పిచికారీ చేసుకోవాలి.పాల్గొన్న అధికారులు

డా. పరిమళ ప్రధాన శాస్త్రవేత్త
డా. చంద్రశేఖర్ శాస్త్రవేత్త
అనీష రూహి మండల వ్యవసాయ అధికారి
ఎ ఈ ఓ లు ఆయేషా, మనోహర్ వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడం బాధాకరం

## హరిహరులను విభజించే హక్కు ఎవరిచ్చారు ?

## అత్తాపురం మహేందర్ రెడ్డి

**( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 29:)**



హిందూ సమాజం అత్యంత పవిత్రంగా ఆరాధించే శ్రీరాముడు, పరమశివుడిని రాజకీయ ప్రయోజనాల కోసం పేదలుధనికులు,ఉత్తరాదిదక్షిణాది అంటూ విభజించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి అన్నారు.హరిహరులు ఒక్కటేనని,భక్తికి ప్రాంతం,కులం,ఆర్థిక స్థాయి వంటి భేదాలు లేవని పేర్కొన్నారు.తెలంగాణలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం దక్షిణ కాశీగా,భద్రాచలం దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందాయని గుర్తుచేశారు.దేవుళ్లను రాజకీయాల్లోకి లాగి భక్తుల విశ్వాసాలను విభజించే ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు.ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన నాయకులు,కోట్లాది మంది ఆరాధించే దేవతల విషయంలో విభజనకు దారితీసే వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.శ్రీరాముడు,పరమశివుడు కోట్లాది హిందువుల ఆరాధ్య దైవాలని, వారి మధ్య విభజన సృష్టించేలా వ్యాఖ్యలు చేయడం హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని మహేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలపై హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాజకీయ ప్రయోజనాల కోసం హరిహరులను కూడా విడదీయాలనుకోవడం ఏ సంస్కృతికి నిదర్శనమని ప్రశ్నించారు.

# ప్రజాసమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు: ఎమ్మెల్యే మల్‌రెడ్డి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 29:-**






అబ్దుల్లాపూర్‌మెట్: నగర శివారు ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అక్రమ కార్యకలాపాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధికారులను ఆదేశించారు. హయత్‌నగర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు అంశాలపై సమీక్షించారు. నగర శివారు ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు పెరగకుండా పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. అవసరమైన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని పెంచేందుకు ఉన్నతాధికారులతో చర్చిస్తానని తెలిపారు. రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, ఇతర సామగ్రి అవసరమైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
30 సెప్టెంబర్ బుధవారం 2026

# గ్రామ పటంపై అభివృద్ధి పనుల ప్రణాళిక

### - గత పనుల వివరాలతోపాటు భవిష్యత్ అవసరాలకు గుర్తింపు




**గీసుగొండ, సెప్టెంబర్ 29 హైదరాబాద్ ఎస్టేట్:**

మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి, ఉపాధి హామీ పనుల ప్రణాళికపై అధికారులు, ప్రజాప్రతినిధులు కసరత్తు చేపట్టారు. ఇందులో భాగంగా గీసుగొండ మండల కేంద్రంలో అనంతారం గ్రామ చిత్రపటాన్ని రూపొందించి, వీజీపీపీ, వీబీజీ రామ్ జీఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద గతంలో చేపట్టిన పనులతోపాటు ఇకపై చేపట్టాల్సిన పనులను వివరించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతలను గుర్తించి భవిష్యత్ కార్యక్రమాలకు దిశానిర్దేశం చేసేలా చిత్రపటాన్ని రూపొందించారు. దీంతో గ్రామంలో ఎక్కడ ఏ పనులు జరిగాయి, ఇంకా ఏ ప్రాంతాల్లో అవసరాలు ఉన్నాయనే అంశాలపై స్పష్టత వచ్చేలా కసరత్తు చేశారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కరాటేలో గౌతమ్‌కు రెండు పతకాలు

### - ముంబయి అంతర్జాతీయ పోటీల్లో స్వర్ణం, రజతం

**వరంగల్, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**




ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆకారపు గౌతమ్ ముంబయిలో నిర్వహించిన అఖిల భారత అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటాడు. 13 ఏళ్ల లోపు బాలుర విభాగంలో స్వర్ణ పతకం, ఫైటింగ్ విభాగంలో రజత పతకం సాధించాడు. చిన్న వయసులోనే రెండు పతకాలు సాధించడం గౌతమ్ కఠోర సాధన, క్రమశిక్షణకు నిదర్శనమని నిర్వాహకులు పేర్కొన్నారు. అతని విజయాన్ని పలువురు అభినందించారు. భారత ప్రధాన శిక్షకుడు హసన్ మహ్మద్ ఇస్మాయిల్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉరుగొండ చంద్రశేఖర్ మాస్టర్, తుమ్మల పరమేశ్వర్ మాస్టర్, శివ షోటోకాన్ కరాటే అకాడమీ ప్రధాన శిక్షకుడు నూనె శివకుమార్ తదితరులు గౌతమ్‌ను అభినందించారు.

# పట్టభద్రుల ఎన్నికలకు బీజేపీ సన్నాహాలు

### - తెలంగాణలో ఎన్నికల కార్యాచరణపై నేతల దిశానిర్దేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**



హైదరాబాద్ ఖైరతాబాద్‌లోని శ్రీ విశ్వేశ్వరయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన బీజేపీ తెలంగాణ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నాయకులకు ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో నర్సంపేట నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. కంభంపాటి పుల్లారావు పాల్గొన్నారు.

# ఇళ్ల కేటాయింపులో అవకతవకలు మద్దిరాలలో హై టెన్షన్




**హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)**

మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ పంపిణీలో అవకతవకలు జరిగాయని గ్రామ ప్రజలు ఆరోపించారు అనంతరం వారు మాట్లాడుతూ అర్హత ఉన్న వారికి అందకుండా అనార్హత ఉన్నవారికి డబల్ బెడ్ రూములు అందించడం జరిగినదని సరైన పారదర్శకంగా ఇళ్ల కేటాయింపులు జరగలేదని ఇట్టి కేటాయింపులను ఆపి మళ్లీ నిజమైన లబ్ధిదారులను గుర్తించి మాకు న్యాయం చేయాలని ఇక్కడికి వచ్చిన అధికారులను నిలదీయడం జరిగినది ప్రభుత్వ అండదండలతో అధికార యంత్రాంగం ఇష్టం వచ్చిన రీతిలో ఎంపిక చేయడం సరైనది కాదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు సమావేశంలో మైనార్టీ కి ఒక్క ఇల్లు కూడా కేటాయించలేదని మైనార్టీ అభ్యర్థి పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యకు ప్రయత్నించడం జరిగినది. ఇట్టి విషయాన్ని గమనించిన పోలీసులు తక్షణమే అట్టి వ్యక్తులను పోలీస్ స్టేషన్ తరలించడం జరిగినది. మాకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని అవసరమైతే ఇట్టి విషయంపై సీఎంను కలవడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ తబిత, మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణరెడ్డి, హౌసింగ్ పిడి, సర్పంచ్ నాగరాజు రాంపాక, ఉప సర్పంచ్ లింగమ్మ, మరియు సి ఐ, మరియు ఎ ఎస్ ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ సహకార బ్యాంకు సర్వసభ్య సమావేశం

### - రైతు ప్రయోజనాలే సహకార బ్యాంకుల లక్ష్యం

### - గోదాములు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు కృషి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతిదీ సెప్టెంబర్ 29:-**






తుర్కయంజాల్: వ్యవసాయ రంగం అభివృద్ధితోనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సాగు విస్తీర్ణం క్రమంగా తగ్గుతుండటం ఆందోళన కలిగించే అంశమని, రైతుల ఉనికి సమాజ మనుగడకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అన్నదాతల అభ్యున్నతికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం 55వ సర్వసభ్య సమావేశం చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘం ఆర్థిక కార్యకలాపాలు, లాభనష్టాల వివరాలను పాలకవర్గం ఆయనకు వివరించింది. సంస్థ పనితీరును పరిశీలించిన ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

అనంతరం రైతులకు వ్యవసాయ పనిముట్లు, చెక్కులను పంపిణీ చేశారు. సహకార సంఘం ద్వారా వచ్చే ఆదాయాన్ని రైతుల అవసరాలకు ఉపయోగించేలా ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులకు అవసరమైన నిల్వ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడానికి గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణంపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇందుకు అవసరమైన స్థల సమీకరణకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా పండించే నూనెగింజలకు విలువ జోడించేలా ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు. కోహెడలో ప్రతిపాదిత భారీ సమీకృత మార్కెట్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో వాణిజ్య కార్యకలాపాలు పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డిసిసి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, తుర్కయంజాల్ సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫిర్యాదులపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాలి

### : ఎమ్మెల్యే సబిత, మాజీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 29:-**





ఇబ్రహీంపట్నం: చర్లపటేల్‌గూడలోని బీసీ, మైనారిటీ గురుకుల ప్రాంగణంలో విద్యార్థులు, మహిళా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆరా తీశారు. ఇటీవల ప్రాంగణంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్‌పై లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణలు రావడంతో వారు గురుకులాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ శ్రీలతతో వారు మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. విద్యార్థులు, సిబ్బంది నుంచి గతంలోనే పలు ఫిర్యాదులు అందినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిపై సంబంధిత అధికారులు తగిన స్థాయిలో స్పందించలేదని వారు ఆరోపించారు. విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశాల్లో నిర్లక్ష్య ధోరణి సరికాదని పేర్కొన్నారు.

తమపై ఆరోపణలు వచ్చిన వ్యక్తి బీఆర్ఎస్ నేతలు గురుకులానికి వస్తున్న విషయం తెలుసుకుని అక్కడికి హాజరుకాకపోవడంపై వారు ప్రశ్నలు సంధించారు. బాలికల వసతి, విద్యాభ్యాసానికి సంబంధించిన ప్రాంగణంలో పురుష సిబ్బంది నియామకంపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. లైంగిక వేధింపుల ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆరోపణలు నిర్ధారణైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ వ్యవహారంపై తక్షణమే దృష్టిసారించి, అధికారుల నుంచి నివేదిక తెప్పించడంతో పాటు విద్యార్థుల రక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# వరల్డ్ హార్ట్ డే సందర్భంగా “వాక్ ఫర్ ఎ హెల్తియర్ హార్ట్” నిర్వహించిన వరంగల్ మెడికవర్ హాస్పిటల్

### గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించిన వైద్య నిపుణులు వాకథాన్, జుంబా కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం

**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**




వరంగల్, 29 సెప్టెంబర్, 2026: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ ఆధ్వర్యంలో “వాక్ ఫర్ ఎ హెల్తియర్ హార్ట్” పేరుతో ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండె ఆరోగ్య పరిరక్షణ, హృదయ సంబంధ వ్యాధుల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ (జూ=) ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ నుంచి భద్రకాళి బండ్ (ట్యాంక్ బండ్) వరకు వరల్డ్ హార్ట్ డే వాకథాన్ నిర్వహించారు. ప్రజలు నిత్య జీవితంలో క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా గుండె ఆరోగ్యంపై నిపుణుల అవగాహన సదస్సుతో పాటు జుంబా డాన్స్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. దీంతో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ గుండె జబ్బుల నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి అవగాహన పొందారు. ఈ అవగాహన కార్యక్రమానికి మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ సీనియర్ కార్డియాలజీ నిపుణులు డా. సంతోష్ మోహన్‌లాల్ మోదాని, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్; డా. శ్రవణ్ కుమార్ రాంపెల్లి, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్; డా. షఫీ పాలగిరి, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, గుండె సంబంధిత హెచ్చరిక సంకేతాలను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, ప్రాథమిక సీపీఆర్ విధానాలను నేర్చుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. డా. షఫీ పాలగిరి మాట్లాడుతూ, “గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక లేదా వ్యాయామం చేయాలి. ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. ఆరోగ్యకరమైన జీవనశైలితోనే గుండె జబ్బులను చాలా వరకు నివారించవచ్చు” అని అన్నారు.

# కోహ్లీకి హ్యాట్సాఫ్.. అతని ఆత్మవిశ్వాసమే వేరు : కపిల్ దేవ్



టీమిండియా పరుగుల యంత్రం విరాట్ కోహ్లీపై భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ప్రశంసల వర్షం కురిపించాడు. వన్డే ఫార్మాట్‌లో కోహ్లీ అత్యంత వేగంగా 15,000 పరుగులు పూర్తి చేసిన చారిత్రక ఘనతపై కపిల్ స్పందించాడు. కోహ్లీ నిలకడ, అంకితభావం అద్భుతమని కొనియాడాడు.

ఏఎన్ఐ (ANI) వార్తా సంస్థతో మాట్లాడుతూ, “విరాట్‌కు హ్యాట్సాఫ్. ప్రపంచంలో 60కి పైగా బ్యాటింగ్ సగటు ఉన్న ఆటగాళ్లు చాలా తక్కువ మంది ఉంటారు“ అని కపిల్ అన్నాడు. కోహ్లీ అపారమైన నైపుణ్యం కలవాడని, ముఖ్యంగా అతని ఆత్మవిశ్వాసం, తనను తాను నమ్మే తత్వం అతడిని ప్రత్యేకంగా నిలుపుతాయని వివరించాడు. వెస్టిండీస్‌తో జరిగిన ఓ వన్డే మ్యాచ్‌లో కేవలం 88 బంతుల్లో అజేయంగా 139 పరుగులు చేసిన సందర్భంగా కోహ్లీ ఈ మైలురాయిని అందుకున్నాడు. ఈ ఘనతతో, వన్డేల్లో 15,000 పరుగుల మార్కును చేరిన రెండో భారత ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ సరసన నిలిచాడు. కాగా, 2023 ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో సచిన్ రికార్డును అధిగమించి 50వ వన్డే సెంచరీని నమోదు చేయడం కూడా కోహ్లీ కెరీర్‌లో మరో మరపురాని ఘట్టం. కపిల్ దేవ్ వంటి దిగ్గజం నుంచి వచ్చిన ఈ ప్రశంసలు కోహ్లీ స్థాయిని మరింతగా చాటుతున్నాయి.

# సీపీఆర్.. ప్రాణరక్షణకు తొలి అడుగు

## - వైద్య సాయం అందేలోపు ప్రాణాలను నిలబెట్టే కీలక చర్య.. - శిక్షణతో వాకర్స్ సన్నద్ధం

**హనుమకొండ, సెప్టెంబర్ 29 హైదరాబాద్ ఎస్టేట్:**

అత్యవసర సమయంలో ప్రాణరక్షణకు ఉపయోగపడే సీపీఆర్‌పై సైకిల్ వాకర్స్‌కు శిక్షణ ఇచ్చారు. వైద్య సాయం అందేలోపు ప్రాథమిక ప్రాణరక్షణ చర్యలు చేపట్టే నైపుణ్యాన్ని అందిపుచ్చుకున్న వాకర్స్ తమ కుటుంబాలతోపాటు బహిరంగ ప్రదేశాల్లో అవసరమైన వారికి సకాలంలో సహాయం అందించేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సైకిల్ వాకర్స్ వరంగల్ జిల్లా 303 ఆధ్వర్యంలో అధ్యక్షుడు జంగ గోపాల్‌రెడ్డి నేతృత్వంలో పబ్లిక్ గార్డెన్స్ నుంచి కాకతీయ మెడికల్ కాలేజీ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్‌ఆర్‌ఐ ఆడిటోరియంలో ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ రామక శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీపీఆర్ అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో స్పందించడం, వైద్య సాయం అందే వరకు చేపట్టాల్సిన ప్రాథమిక చర్యలపై అవగాహన కల్పించారు. తన సీపీఆర్ అవగాహనతో నిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో కుప్పకూలిన ఓ వ్యక్తికి సీపీఆర్ అందించి వైద్యుల వద్దకు చేర్చిన అనుభవాన్ని జంగ గోపాల్‌రెడ్డి వివరించారు. సకాలంలో స్పందించడం ద్వారా ప్రాణరక్షణకు తోడ్పడిన అనుభూతి ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రాణరక్షణ నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలని




సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి అనంత్, శేఖర్‌గౌడ్, సత్యనారాయణ, రాజమౌళి, రాంబాబు, లక్ష్మయ్య, మహేందర్‌తోపాటు యోగా సభ్యులు, వాకర్స్ పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన.. తహసిల్దార్



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)

మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను స్థానిక తహసిల్దార్ తబిత ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల మెనూను అడిగి తెలుసుకుని అనంతరం స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి ఉపాధ్యాయుల పని దినాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని స్పెషల్ ఆఫీసర్ తేజశ్రీకి సూచించడం జరిగినది. తరగతి గదులను మరియు వంటశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు పిల్లలతో మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేయండి ఎంపీడీవో శ్రీనివాస్

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 29




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజవర్గం కందుకూరు గుమ్మడవెల్లి గ్రామంలో ఆసరా పింఛన్లు ఇంటింటి తిరిగి సర్వే చేసి ఎంక్వయిరీ చేసిన ఎంపీడీవో శ్రీనివాస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ పల్స మహేష్ గౌడ్ ఉప సర్పంచ్ మౌనిక సంతోష్ వార్డు సభ్యులు తిరుమలేశా పంచాయతీ సెక్రెటరీ శ్రీశైలం ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్ గౌడ్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొనడం జరిగింది

# పత్తి రైతుకు భారం వద్దు

## - అమ్మకపు ఖర్చులు తొలగించాలి..

## - కౌలు రైతుకు గుర్తింపు ఇచ్చి దళారుల బారిన పడకుండా నేరుగా సీసీఐకి విక్రయించే అవకాశం కల్పించాలి

**వరంగల్, సెప్టెంబర్ 29, హైదరాబాద్ ఎస్టేట్:**

పత్తి పంటను మార్కెట్‌లో విక్రయించే సమయంలో రైతుపై ఎలాంటి అదనపు భారం పడకుండా చర్యలు తీసుకోవాలని, కౌలు రైతులు తాము పండించిన పంటను నేరుగా విక్రయించుకునే అవకాశం కల్పించాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. 202627 సీజన్‌లో సీసీఐ పత్తి కొనుగోళ్ల నేపథ్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం, అఖిలభారత కిసాన్ సంఘటన్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మార్కెట్‌కు పత్తిని తీసుకొచ్చిన రైతు ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పంటను విక్రయించుకునేలా మార్కెట్ కమిటీ చర్యలు తీసుకోవాలని కోరారు. సీసీఐకి పత్తి విక్రయించిన 24 గంటల్లోనే రైతు ఖాతాలో డబ్బు జమ అయ్యేలా చూడాలని, మార్కెట్ ఆవరణలోకి రైతులు తీసుకొచ్చిన పత్తినే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోవడంతో తాము పండించిన పత్తిని నేరుగా విక్రయించుకోలేక దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని రైతు సంఘాల నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కనీస మద్దతు ధర కంటే తక్కువకు పంటను విక్రయించి నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. కౌలు రైతులను తక్షణమే గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేసి, వారు పండించిన పత్తిని నేరుగా విక్రయించుకునే అవకాశం కల్పించాలని




కోరారు. సీసీఐ ఎకరాకు 12 క్వింటాళ్ల చొప్పున పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుకు పంట అమ్మకంలో భారం లేకుండా, కౌలు రైతుకు నేరుగా విక్రయించే అవకాశం కల్పిస్తూ సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, అఖిలభారత కిసాన్ సంఘటన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుధామల భాస్కర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జనసేన ప్రత్యామ్నాయం

## పట్టభద్రులు,నిరుద్యోగుల సమస్యలపై మండలిలో గళం వినిపిస్తాం గడల శ్రీనివాస్




తెలంగాణ తొలిమెట్టు/వరంగల్,సెప్టెంబర్ 29

హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హనుమకొండ

హనుమకొండ: తెలంగాణలో జనసేన పార్టీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగబోతోందని ఆ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ,మాజీ హెల్త్ డైరెక్టర్,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్ అన్నారు.హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ హాల్‌లో జనసేన ముఖ్య నాయకులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గడల శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక న్యాయమే జనసేన లక్ష్యమన్నారు.పట్టభద్రులు,నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.విద్య,ఉపాధి,ఉద్యోగ నియామకాలు,యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాలను శాసనమండలి వేదికగా బలంగా ప్రస్తావిస్తామని పేర్కొన్నారు.సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు,హక్కులు అందేలా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు.జనసేన తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించాలని,ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.మచ్చ సుధాకర్,శ్రీధర శర్మ మాట్లాడుతూ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ మాదిరెడ్డి దామోదర్‌రెడ్డి,జిల్లా నేతలు గాదె పృథ్వీ,గోల్ల రాజేంద్రప్రసాద్,గడ్డం రాకేష్,డా.పద్మజాదేవి,కరాటే ప్రభాకర్,మెరుగు శివకోటి,అమంచ సునీల్,నామాల సిద్ధులు,రాజ్‌కుమార్,ప్రశాంత్‌రెడ్డి,బర్ల శివ,ముస్కు రమేష్,ప్రశాంత్,సనత్,ప్రసన్నకుమార్,చక్రపాణి,రవిష్,నగేష్,ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్లు,నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు పాల్గొన్నారు.

# జెన్‌కో కేంద్రాలకు రోజుకు 75,500 టన్నుల బొగ్గు సరఫరాకు కార్యాచరణ

## ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో సింగరేణి, జెన్‌కో సీఎండీల ప్రత్యేక సమీక్ష

## ప్లాంట్ల వారీ అవసరాలు, రైల్వే రేకులు, రవాణా సమస్యలపై చర్చ

**హైదరాబాద్ ఎస్టేట్ సెప్టెంబరు 29,**

రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి, తెలంగాణ జెన్‌కో సంస్థలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాయి. రోజుకు 75,500 టన్నుల బొగ్గు సరఫరా లక్ష్యంపై మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ప్రత్యేక సమన్వయ సమావేశంలో చర్చించాయి. సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్లు, జెన్‌కో విద్యుత్ కేంద్రాల చీఫ్ ఇంజినీర్లు, ఇరు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్యుత్ కేంద్రాల వారీగా బొగ్గు అవసరాలు, ప్రస్తుతం జరుగుతున్న సరఫరా, బొగ్గు నాణ్యత, రైల్వే రేకుల అందుబాటు, లోడింగ్‌అన్‌లోడింగ్, రవాణాలో ఎదురవుతున్న ఇబ్బందులను సమీక్షించారు.

రైలు మార్గంలో 56 వేల టన్నులు, రోజుకు 14 రైల్వే రేకుల ద్వారా 56 వేల టన్నులు, రోడ్డు మార్గంలో 19,500 టన్నులు సరఫరా చేసే ప్రణాళికపై సమావేశంలో చర్చించారు. కొత్తగూడెం విద్యుత్ కేంద్రానికి రోజుకు 24 వేల టన్నులు, కాకతీయకు 4,500 టన్నులు, భద్రాద్రికి 15 వేల టన్నులు,







యాదాద్రికి 34 వేల టన్నుల బొగ్గు అవసరాలపై కేంద్రాల వారీగా సమీక్షించారు. యాదాద్రికి సరఫరా కోసం ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి రెండు రేకుల ద్వారా రోజుకు 8 వేల టన్నులు, స్థానిక సింగరేణి గనుల నుంచి ఆరు రేకుల ద్వారా 36 వేల టన్నులు రవాణా చేసే అంశంపై కార్యాచరణ రూపొందించారు. నైనీ నుంచి సరఫరా పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు సింగరేణి అధికారులు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే 31 శాతం పెరుగుదల

ఈ నెలలో 28వ తేదీ నాటికి జెన్‌కో విద్యుత్ కేంద్రాలకు రోడ్డు, రైలు మార్గాల్లో కలిపి 15.02 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేసినట్లు సింగరేణి మార్కెటింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. గత ఏడాది సెప్టెంబరులో ఇదే కాలంలో 11.44 లక్షల టన్నులు మాత్రమే సరఫరా కాగా, ఈసారి 3.58 లక్షల టన్నులు, అంటే సరఫరా సుమారు 31 శాతం పెరిగిందని వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో విద్యుత్ డిమాండ్ పెరిగిందని, ఉత్పత్తికి అనుగుణంగా మరింత బొగ్గు అవసరమని జెన్‌కో అధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. బొగ్గు సరఫరా, రవాణా, స్వీకరణలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత ఏరియా జీఎంలు, విద్యుత్ కేంద్రాల సీఈలు పరస్పర సమన్వయంతో ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని సమావేశంలో సూచించారు. ఇందుకోసం ఫోన్, వాట్సప్ గ్రూపుల ద్వారా రోజువారీ సమాచార మార్పిడి కొనసాగించాలని, రేకుల సమీకరణతో పాటు లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలగకుండా నాణ్యమైన బొగ్గు సరఫరా జరిగేలా ఇరు సంస్థలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ తరహాలో ప్లాంట్ల సీఈలు, బొగ్గు సరఫరా చేసే ఏరియాల జీఎంలతో సంయుక్త సమన్వయ సమీక్ష నిర్వహించడం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), జీఎం (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జెన్‌కో విద్యుత్ కేంద్రాల చీఫ్ ఇంజినీర్లు, సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్లు, పాల్గొన్నారు.

పత్రిక ప్రచురణార్థం
తేదీ: 29-9-26
స్థలం: పోచమ్మ మైదాన్, వరంగల్.
హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ
వరంగల్ మామ్నూర్ ఎయిర్ పోర్ట్ కి" మహారాణి రుద్రమదేవి విమానాశ్రయం" అని పేరు సముచితం అనే అంశంపై రేపు సాయంత్రం ఆరు గంటలకి ఎంజీఎం ఆసుపత్రి ఎదురుగా గల ఐఎంఏ హాల్ నందు చర్చ వేదిక నిర్వహించనున్నట్లు ప్రజ్ఞాభారతి-వరంగల్ కన్వీనర్ ప్రొఫెసర్ రాంగోపాల్ రెడ్డి ( ఎన్ఐటి వరంగల్) తెలిపారు.
నేడు ప్రజ్ఞాభారతి వరంగల్ కార్యాలయం నందు చర్చా వేదిక గోడ పత్రికను ఆవిష్కరించారు. రేపు జరగబోయే చర్చా వేదికలో ప్రధాన వక్తగా ప్రజ్ఞాభారతి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ విశ్లేషకులు చార్టెడ్ అకౌంటెంట్ మామిడాల గిరిధర్, అలాగే ముఖ్యఅతిథిగా ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ వీరంరాజు సోమశేఖర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ చర్చా వేదికలో నగర ప్రజలు మేధావులు పుర ప్రముఖులు సాహితీవేత్తలు, విద్యార్థులు చరిత్రకారులు అందరూ పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోగలరని విజ్ఞప్తి చేశారు. నేటి గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రాంత బాధ్యులు చామర్తి ప్రభాకర్ (అడ్వకేట్), జిల్లా




కోకన్వీనర్ బూర రమేష్, ప్రజ్ఞాభారతి సభ్యులు పాల్గొన్నారు.



స్థలం: పోచమ్మ మైదాన్, వర
వరంగల్ మామ్నూర్ ఎయిర్ పోర్ట్ కి" మహారాణి రుద్రమదేవి విమానాశ్రయం" అని పేరు సముచితం అనే అంశంపై రేపు సాయంత్రం ఆరు గంటలకి ఎంజీఎం ఆసుపత్రి ఎదురుగా గల ఐఎంఏ హాల్ నందు చర్చ వేదిక నిర్వహించనున్నట్లు ప్రజ్ఞాభారతి-వరంగల్ కన్వీనర్ ప్రొఫెసర్ రాంగోపాల్ రెడ్డి ( ఎన్ఐటి వరంగల్) తెలిపారు.
నేడు ప్రజ్ఞాభారతి వరంగల్ కార్యాలయం నందు చర్చా వేదిక గోడ పత్రికను ఆవిష్కరించారు. రేపు జరగబోయే చర్చా వేదికలో ప్రధాన వక్తగా ప్రజ్ఞాభారతి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రముఖ విశ్లేషకులు చార్టెడ్ అకౌంటెంట్ మామిడాల గిరిధర్, అలాగే ముఖ్యఅతిథిగా ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ వీరంరాజు సోమశేఖర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ చర్చా వేదికలో నగర ప్రజలు మేధావులు పుర ప్రముఖులు సాహితీవేత్తలు, విద్యార్థులు చరిత్రకారులు అందరూ పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోగలరని విజ్ఞప్తి చేశారు. నేటి గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రాంత బాధ్యులు చామర్తి ప్రభాకర్ (అడ్వకేట్), జిల్లా కోకన్వీనర్ బూర రమేష్, ప్రజ్ఞాభారతి సభ్యులు పాల్గొన్నారు.